ఇవి కాలువలే..!?

ఖరీఫ్‌కు ముంపు బెడద తప్పేనా..?!

- గుర్రపు డెక్క, తూటి కాడతో పూడుకుపోయిన డ్రెయిన్లు
- పూడికతీత ఊసెత్తని కూటమి నేతలు
- గతంలో ఖరీఫ్‌కు ముందే పూడికలు తీసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- వేసవిలోనైనా పూడికలు తీయించాలని కోరుతున్న రైతులు



నేతాజీ నగర్ వద్ద గుర్రపు డెక్కతో పూడుకుపోయిన వాడమురుగు డ్రెయిన్



గుడ్డికాయలంక అక్కిలేరు వద్ద తూటికాడతో నిండిపోయిన రేపల్లె మెయిన్ డ్రెయిన్



ఓల్డ్‌టౌన్ వద్ద గడ్డితో పూడుకుపోయిన వాడమురుగు డ్రెయిన్

రేపల్లె రూరల్: ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతన్నలను మురుగు కాలువల సమస్య వెంటాడుతోంది. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ ఖరీఫ్‌లో వరి పంటకు ముంపు బెడద తప్పేలా లేదు. తీరంలో నెలల తరబడి కష్టించిన రైతులకు పంట చేతికొచ్చే సమయంలో వర్షం కురిసిందంటే గుండెల్లో గునపాలతో పొడిచినట్లుగా కాల్వల్లోని గుర్రపుడెక్క, తూటికాడ సమస్య వేధిస్తోంది. పంట చేతికొచ్చే సమయంలో ఆకస్మికంగా కురిసే వానలతో పంట పొలాల్లో చేరిన వర్షపు నీరు బయటకు పోయే పరిస్థితులు కనిపించడం లేదు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వంగా వారి కష్ట సుఖాలనెరిగి ఖరీఫ్‌కు ముందే అవసరమైన డ్రెయిన్‌లలో తూటికాడ, గుర్రపు డెక్కలను తొలగించి సమస్యను పరిష్కరించేది. అయితే గత ఏడాది సైతం రేపల్లె డివిజన్‌లోని డ్రెయిన్‌లలో పూడికలు తీయించిన దాఖలాలు లేవు. ఈ వేసవిలోనైనా పూడికలు తీయించి ఖరీఫ్ ముంపు బెడద నుంచి ఉపశమనం కలిగించాలని రైతులు కోరుతున్నారు.

ప్రధాన డ్రెయిన్‌లు ఇవే...

రేపల్లె సబ్ డివిజన్‌లో ప్రధానంగా ఉన్న ఆర్‌ఎం డ్రెయిన్, బీఎం డ్రెయిన్, జగజ్జేరువు కాలువ, రేపల్లె మురుగు కాలువ, వాడమురుగు డ్రెయిన్, రేపల్లె న్యూకోర్స్, ఓల్డ్‌కోర్స్‌లలో తూటి కాడ, గుర్రపు డెక్క, ప్లాస్టిక్, చెత్త చెదారాలతో పూడుకుపోయి కుచించుకుపోయాయి. ఈ కాల్వల ద్వారానే పంట పొలాల్లో వర్షపు నీరు బయటకు పోవాల్సి ఉంది.

■ రేపల్లె నియోజకవర్గంలోని రేపల్లె, రేపల్లె మండలం, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల్లో 34,060 హెక్టార్‌లలో ఖరీఫ్ వరి సాగు అవుతుంది. ఈ సాగు భూమిలలో వృధానీరుతో పాటు అధిక వర్షాలు కురిసిన సమయంలో నీరు ఈ ప్రధాన మురుగు కాల్వల ద్వారానే పారుదల కావాల్సి ఉంది. కాలువలు పూడుకుపోయి ఉండటంతో నీటి పారుదల ప్రశ్నార్థకంగా ఉందని రైతులు భయాందోళన చెందుతున్నారు.

■ పంట చివరి దశ నవంబర్, డిసెంబర్ మాసాలలో ఈ ప్రాంతాలలో అధిక వర్షపాతం నమోదవుతూ ఉంటుంది. ఆ సమయంలో సకాలంలో నీరు పారుదల కాకుంటే పంట ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయావాల్సి వస్తుందని రైతన్నలు భయాందోళనలకు గురవుతున్నారు.

పూడికతీత పనులు చేయాలి

వర్షాలు పడే సమయంలో కాలువల ద్వారా నీరు బయటకు పోయేలా అధికారులు డ్రెయిన్‌ల పూడిక తీత పనులు పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. వేసవి ప్రారంభమై నెలగడుస్తున్నా అటు పాలకులు, ఇటు అధికారులు పూడికతీత పనుల ఊసెత్తకపోవటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి డ్రెయిన్ పూడిక తీత పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం

రేపల్లె వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ప్రధాన మురుగు కాల్వలు, పంట కాలువలలో పూడికలు తీయించి, అభివృద్ధి చేసేందుకు రూ.2 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే పూడిక తీత పనులు ప్రారంభిస్తాం.

– అనిల్‌కుమార్, డ్రైనేజ్ డీఈ

క్లుప్తంగా

అగ్ని ప్రమాద బాధితులకు కోన ఆర్థిక సాయం



బాపట్ల: మండలంలోని మురుకుండపాడు గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులు బెజ్జం శాంతిబాబు కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అందించారు. శుక్రవారం బాధితులను కలిసి పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుంచి కూడా సాయం అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కోనతోపాటు పార్టీ మండల అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, జోగి రాజా తదితరులు ఉన్నారు.

రేషన్ షాపుల్లో తనిఖీలు

తెనాలిటౌన్: రూరల్ మండలం కొలకలూరు గ్రామంలోని రేషన్ షాపులపై శుక్రవారం పౌరసరఫరాల శాఖాధికారులు మెరుపుదాడి చేశారు. ఇన్‌ఛార్జి డీటీ జాన్, సిబ్బంది రేషన్ షాపులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్‌లోని వ్యత్యాసాలను గుర్తించారు. రేషన్ లబ్ధిదారుల ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో మొత్తం ఏడు రేషన్ షాపులు ఉండగా అన్నింటా తనిఖీ చేస్తున్నామని, త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేపడతామని స్పష్టం చేశారు. తహసీల్దార్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు వివరించారు. రేషన్ లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయకుండా ఉంటే సహించేది లేదని డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లను ఉద్దేశించి హెచ్చరించారు.

షూటింగ్‌లకు అనువైనది పేరేచర్ల అటవీప్రాంతం

సినీ దర్శకుడు దిలీప్‌రాజా



తెనాలిఅర్బన్: పేరేచర్ల సమీపంలో ఉన్న 300 ఎకరాల అటవీ ప్రాంతం సినిమా షూటింగ్‌లకు అనుకూలమని సినీ దర్శకుడు దిలీప్‌రాజా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోకేషన్‌లను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని తెలుగు సినిమా నిర్మాత దర్శకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొండ ప్రాంతంలో ట్రక్కింగ్ సౌకర్యం ఉండటం ప్రయోజనకరమన్నారు. అనేక సన్నివేశాలు దానిలో చిత్రీకరించవచ్చని చెప్పారు. తక్కువ బడ్జెట్‌తో సినిమా నిర్మాణం కూడా ఇక్కడ పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. త్వరలో తాను నిర్మించనున్న సినిమాను ఇక్కడే జరుపుతానని ప్రకటించారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీనివాస్ యాదవ్, ఫారెస్ట్ ఆఫీసర్ పోతురాజు, మణివరన్, కిషోర్ పాల్గొన్నారు.

పర్యావరణానికి మొక్కలు దోహదం



తెనాలిఅర్బన్: పర్యావరణానికి మొక్కలు దోహదపడతాయని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షుడు ఈదర శ్రీనివాసరావు పేర్కొన్నారు. లోకేష్, బాషా సంయుక్త ఆధ్వర్యంలో ఆలపాటి నగర్‌లో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు డాక్టర్ జీవనలత, కన్నెగంటి మురళి, ఈదర పూర్ణచంద్, ఎస్.వెంకటేశ్వరరావు, టి.రాంబాబు, రాజశేఖర్‌రెడ్డి, ఆలపాటి వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాటక రంగానికి పూర్వ వైభవం తెచ్చిన బళ్ళారి రాఘవ



తెనాలిఅర్బన్: నాటక రంగానికి పూర్వ వైభవాన్ని బళ్ళారి రాఘవ తీసుకువచ్చారని ఇస్కఫ్ నాయకురాలు శ్రీదేవి పేర్కొన్నారు. అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ఇస్కఫ్ సమావేశ హాల్‌లో బళ్ళారి రాఘవ వర్ధంతి సభను శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు రంగస్థలానికి కొత్త కళలు ప్రవేశపెట్టిన కీర్తి తోరణాలను ఆయన సంతరించి పెట్టారన్నారు. తెలుగు నాటక రంగంలోనే కాక విదేశాలలో కూడా ఆంగ్ల నాటకాల్లో నటించి దేశానికి పేరు ప్రతిష్టలు తెచ్చారని కొనియాడారు. వెనిగళ్ళ ప్రసాద్ మాట్లాడుతూ గొప్ప రచయితగా, విమర్శకుడుగా రాఘవ పేరుగాంచారన్నారు. బళ్ళారి రాఘవ నాటకాన్ని మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్‌లు చూసి ప్రసంసించారని గుర్తు చేశారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

భావన్నారాయణస్వామి రథం పనులను పరిశీలించిన కోన



బాపట్ల: బాపట్ల భావన్నారాయణస్వామి దేవాలయానికి చెందిన నూతన రథం పనులను మాజీ శాసన సభ ఉప సభాపతి కోన రఘుపతి శుక్రవారం పరిశీలించారు. రథం పనులపై శిల్పి గణపతి ఆచారి, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసమూర్తితో ఆయన చర్చించారు. ఈ సందర్భంలో శిల్పి గణపతా చారి పదే పదే ఇదంతా తమరి కృషి వల్లే జరిగిందని చెప్పారు. అనంతరం భావదేవుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోనతోపాటు బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, మండల అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండలరెడ్డి తదితరులు ఉన్నారు.

మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు

తెనాలిఅర్బన్: పట్టణంలోని క్రైస్తవ సమాధుల ప్రాంగాణాన్ని శుభ్రం చేసిన మున్సిపల్‌కమిషనర్, ఆరోగ్యాధికారి, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దళిత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వమత సామరస్య సుహృద్భవ గౌరవానికి ఇది శుభపరిణామమని చెప్పారు. క్రైస్తవులందరూ భక్తిశ్రద్ధలతో ఈస్టర్‌ను జరుపుకోవాలని ఆకాక్షించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి



రేపల్లెలో గ్యాస్ గోడౌన్ వద్ద అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు



గ్యాస్ గోడౌన్‌లోని సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

అగ్నిమాపక శాఖ అధికారి సాంబశివరావు

రేపల్లె రూరల్: ప్రతి ఒక్కరికి అగ్ని ప్రమాదాలపై అవగాహన ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి వై.సాంబశివరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని వివిధ పెట్రోలు బంకులు, గ్యాస్ కంపెనీ గోడౌన్ వద్ద శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెట్రోలు బంకుల వద్ద ధూమపానం చేయటం, సెల్‌ఫోన్ మాట్లాడటం వంటివి చేయరాదన్నారు. అలా చేస్తే అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. గ్యాస్ గోడౌన్‌ల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ వైర్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన తప్పనిసరి

బాపట్లటౌన్: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. అగ్ని ప్రమాద వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని గ్యాస్ గోడౌన్లు, పెట్రోలు బంక్‌లు, ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజిల్లోని సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేసవి కాలంలో చిన్నపాటి అగ్ని ప్రమాదం జరిగినా అదుపుచేయటం కష్టంగా మారుతుందన్నారు. రెప్పపాటులో భారీ నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. గ్యాస్‌గోడౌన్, పెట్రోల్ బంక్ వాటి పరిసర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీవ్ర నష్టంతోపాటు ప్రాణాపాయం జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరు అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, ఆయా కంపెనీల నిర్వాహకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

పునర్విభజన దుష్ఫలితాలపై సమావేశం రేపు

గుంటూరు రూరల్: పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన, దాని దుష్ఫలితాలపై 20వ తేదీన సమావేశాన్ని నిర్వహించనున్నట్లు బీపీ మండల్ సేన అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు అమరావతి రోడ్డు లోని బీవీఆర్ కన్వెన్షన్‌లో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథులుగా రాజకీయ విశ్లేషకుడు, జైకిసాన్ ఆందోళన నాయకుడు, భారత్ జోడో అభియాన్ వ్యవస్థాపకుడు యోగేంద్ర యాదవ్ పాల్గొంటారని తెలిపారు.

వక్ఫ్ సవరణ బిల్లును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు

రేపల్లెరూరల్: లౌకిక విలువలను, మైనార్టీ హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ కోరారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. వక్ఫ్ చట్టం సవరణ వల్ల కలిగే నష్టాలను తెలుసుకుని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు. మతోన్మాద అజెండాతో కేంద్రంలోని బీజేపీ ఏకపక్షంగా వ్యవహరిస్తుందన్నారు. ముస్లింలను చిన్నచూపు చూస్తూ వారి హక్కులను కాలరాసేలా వక్ఫ్ సవరణ చట్టానికి ఆమోదం తెలిపిందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న టీడీపీ, జనసేనలు బిల్లుకు మద్దతు తెలిపి ముస్లింలకు తీవ్ర అన్యాయం చేసారన్నారు. ముస్లింలతో పాటు లౌకికవాదులు ఐకమత్యంగా బిల్లును వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన సెంటర్‌లతో పాటు మసీదుల వద్ద కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కేవీ లక్ష్మణ్‌రావు, కె.ఆశీర్వాదం, రమేష్, ముస్లిం సంఘాల పెద్దలు మజీదు, ఆరీఫుల్లాఖాన్, సీరాజ్, ఫరీద్, ఆయూఖాన్ పాల్గొన్నారు.

ఎంపీపీ ఎస్టీకి ఇవ్వటంపై వ్యాఖ్యలు చేయటం సరికాదు

ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు



మాట్లాడుతున్న ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు

బాపట్ల: టీడీపీ నాయకులు, మార్కెట్‌యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ఎంపీపీ పదవి ఎస్టీకు కట్టబెట్టారంటూ వ్యంగ్యంగా మాట్లాడటం సరికాదని ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్డి సామాజికవర్గానికి రావాల్సిన ఎంపీపీ సీటును ఎస్టీలకు కేటాయించేందుకు కోన రఘుపతి పూనుకున్నారని మార్కెట్‌యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి మాట్లాడటం సరికాదని చెప్పారు. ఎస్టీల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం మానుకోవాలని చెప్పారు. రెడ్డి సామాజికవర్గానికి చెందిన గ్రామాల్లో కోన రఘుపతి చేసిన అభివృద్ధి కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని సామాజిక వర్గాలకు సమాన ప్రాధాన్యత కల్పించారని అన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కోననే: మరుప్రోలు

బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది కోన రఘుపతి మాత్రమేనని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మరుప్రోలు ఏడుకొండలరెడ్డి సూచించారు. సుబ్బారెడ్డిపాలెం-కప్పలవారిపాలెం రోడ్డుకు 2023-24లో అనుమతులు తీసుకువచ్చింది కోన రఘుపతి అనే విషయాన్ని తెలుసుకుని మాట్లాడాలన్నారు. బాపట్ల ఏరియా వైద్యశాలకు ఒకసారి రూ.కోటి, మరోసారి రూ.3.50 కోట్లు నిధులు విడుదల చేయించి కార్పొరేట్ వైద్యం అందే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు. ఏరియా వైద్యశాల వద్ద సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేసి నెలకు రూ.32 వేలు అద్దె వచ్చే విధంగా చేస్తే కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకుని తొలగించారని దుయ్యబట్టారు. రథం నిర్మాణానికి నిధులు తెచ్చిన కోన రఘుపతి ప్రస్తావనే లేకుండా రథాన్ని తీసుకురావటం బాధాకరమైన విషయమన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్‌బాబు, డాక్టర్ కె.రాజేష్‌కుమార్, సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, నక్కా వీరారెడ్డి, తన్నీరు అంకమ్మరావు, మచ్చా శ్రీనివాసరెడ్డి, జోగి రాజా, శ్రీధర్‌రెడ్డి, మణిరెడ్డి, గోపి, నర్రావుల వెంకట్రావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



కొల్లూరు లూథరన్ చర్చిలో ప్రార్థనలు

కొల్లూరు : గుడ్ ఫ్రైడే ప్రార్థనలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే మండలంలోని పలు గ్రామాలలోని క్రైస్తవ స్మశాన వాటికలకు తరలివెళ్లి తమ కుటుంబాలలో మరణించిన కుటుంబ సభ్యుల సమాధుల వద్ద కొవొత్తులు వెలిగించి, సమాధులను పూలతో అలంకరించి వారిని స్మరించుకుంటూ ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రై డే పురస్కరించుకొని మండలంలోని చర్చిలు, ప్రార్థనా మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. కొల్లూరు లూథరన్ చర్చి, సాల్వేషన్ ఆర్మీ చర్చి, బాప్టిస్టు చర్చిలలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని పాస్టర్ల బైబిల్ బోధనలను ఆలకించారు.

పరిశుద్ధ సిలువ మార్గ ప్రదర్శన

అమర్తలూరు(వేమూరు): ఏసు ప్రభువు సిలువ మార్గ ప్రదర్శన నిర్వహించడం జరిగిందని ఫాదర్ అనిల్ తెలిపారు. అమర్తలూరు మండలంలోని కూచిపూడి గ్రామంలో పునీత గైతానో ఎర్రికో దేవాలయం ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రై డే సందర్భంగా ఏసు సిలువ మార్గ ప్రదర్శన నిర్వహించారు. సిలువ మోస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కూచిపూడి గ్రామానికి చెందిన పాలపై నిషీత్ తలకి ముళ్ల కిరీటం పెట్టి, సిలువ మోస్తూ గ్రామంలోని అన్ని వీధుల్లో ఊరేగించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభించిన ఊరేగింపు మధ్యాహ్నం 2 గంటల వరకు చేశారు. ఏసు క్రీస్తు వేషధారణలో ఉన్న నిషీత్‌ను కొరడాలతో కొడుతూ ఉరేగింపు చేశారు. వేమూరు నియోజకవర్గంలోని కూచిపూడి గ్రామంలో ప్రతి ఏడాది ఈస్టర్ పండగకు ముందు గుడ్ ఫ్రై డే రోజున సిలువ మార్గ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఫాదర్ అనిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

కర్లపాలెం: గుడ్ ఫ్రైడే ప్రార్థనలను శుక్రవారం క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గుడ్ ఫ్రై డే సందర్భంగా పేరలి గ్రామంలో క్రైస్తవ యువకులు సిలువ యాత్ర నిర్వహించారు. ఏసు ప్రభువు సిలువపై పలికిన ఏడు మాటలను ప్రార్థనా మందిరాలలో పాస్టర్లు విశ్వాసులకు వివరించారు. యాజలి, బిడారుదిబ్బ, బుద్ధాం, కర్లపాలెం, చింతాయపాలెం, గణపవరం, కట్టావాద, పేరలిపాడు, పేరలి, పెదగొల్లపాలెం, నల్లమోతువారిపాలెం, పెదమార్పు వారిపాలెం, యారంవారిపాలెం, దాస్‌నగర్, ఇందిరానగర్, రాజీవ్‌నగర్, బొద్దుకూరుపాలెం గ్రామాలలో ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అనంతరం భక్తులకు పానకం, ప్రసాదాలను పంపిణీ చేశారు.



పేరలిలో ఏసు ప్రభువును సిలువ వేసిన ఘటనను ప్రదర్శించిన యువకులు



కూచిపూడి గ్రామంలో సిలువ మార్గ ప్రదర్శన

పచ్చి రొట్ట వినియోగంతో భూసారం పెరుగుతుంది


ప్రకృతి వ్యవసాయం సి.ఆర్.పి అద్దంకి వెంకటరమణ



రైతులకు విత్తనాలు అందజేస్తున్న వెంకటరమణ

కొల్లిపర: 30 రకాల పచ్చి రొట్ట విత్తనాలను భూమిలో వేయటం వలన భూమికి భూసారం పెరగటంతో పాటు పంటలకు నాణ్యమైన బలం లభిస్తుందని వల్లభాపురం ప్రకృతి వ్యవసాయం సి.ఆర్.పి అద్దంకి వెంకటరమణ రైతులకు సూచించారు శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం కార్యక్రమం ద్వారా రైతులకు 30 రకాల పచ్చి రొట్ట విత్తనాలను ప్యాకేజీ రూపంలో తయారుచేసి రైతులకు ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చ రొట్ట విత్తనాలు పంట భూమిలో సాగు చేయటం వలన భూసారం పెరిగి పంటలకు ఆశించే క్రిమి కీటకాలను తగ్గించడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. తద్వారా పంటలు నాణ్యమైన దిగుబడులతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించే ఆహార పదార్థాలు ప్రతి ఒక్కరికీ అందించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా గ్రామంలో రైతులకు పి.ఎం.డి.ఎస్ విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రజక వలంటరీ సర్వీస్ సొసైటీ సేవలు అభినందనీయం



తెనాలిఅర్బన్: రజక వలంటరీ సర్వీస్ సొసైటీ సేవలు అభినందనీయమని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వల్లూరి మహాలక్ష్మిపతి రావు పేర్కొన్నా రు. రజక వలంటరీ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మారీసుపేట రెండు గేట్ల మధ్యలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ 8 సంవత్సరాల నుంచి వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం జరుగుతుందన్నారు. అధ్యక్షుడు పోతర్లంక ప్రసాద్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌లు, చలివేంద్రాలు వంటి వాటి ద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో24వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ పెదలంక లక్ష్మీలావణ్య, కార్యదర్శి పెటేటి శ్రీనివాస్, నాయకులు పెదలంక వెంకటేశ్వర్లు, పోతర్లంక శ్రీనివాస్, శివరామకృష్ణ, వెంకటనాంచారయ్య, మురళీకృష్ణ, మోపిదేవి శ్రీనివాస్, కొల్లూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020

Case No.OA 781/2024

Summons by way of Paper Publication Under Sub-Sec (4) of Sec, 19 of the Act, read with Sub-Rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Between:
Union Bank of India, Eluru Branch Vs M/s Uma Sree Enterprises & 8 others
To,
Defendant No.7: Mrs Bojja Chamundeswari, W/o Bojja Srinivasa Rao, H.No.1-36/b, Kuravi Village & Mandal, Warangal-506105.
Defendant No.8: Mrs Prasadam Kaleswari, W/o Prasadam Srinivasa Rao, H.No.9-88-2, Munangivaripalem, Tsundru, Guntur District-522318.

SUMMONS

WHEREAS, OA No.781/2024 was listed before the Hon'ble Presiding Officer/Registrar on 02-05-2025.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.1,25,20,562.17 Ps (Application along with copies of documents etc. annexed)
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties an assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Presiding Officer on 02-05-2025 at 10.30 A.M failing the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of this tribunal on this date: 15th April, 2025

Signature of the Officer Authorised to issue summons